**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.03-04-2018.**

# <u>పోలీస్ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ముగింపు సందర్భంగా అన్నసమారాదన</u>

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ బందర్‌రోడ్డు నందు పోలీస్ క్వార్టర్స్ సముదాయంలో ఉన్న రామాలయంలో ది.26.03.2018 తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా కార్యక్రమానికి హాజరు కాగా, లా&ఆర్డర్-1 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ దంపతులు సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ది.26.02.2018 నుండి 03.04.2018 వరకు నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు సీతా రాముల వారికి విశిష్ట పూజలను నిర్వహించి ఈ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా మద్యహాన్నం అన్నసమారాదన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి గారు, సాయుధ దళాదిపతి శ్రీ కె.కోటేశ్వర రావు, ఆర్ఐ శ్రీ అజిమ్‌తుల్లా, ఆర్.ఎస్.ఐలు నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు విజయవాడ సిటీ పోలీస్ అసోసియేషన్ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

--xx--